
"అరేయ్ అన్నాయ్,

నీవు పోరిపోరి నాచేత అప్లయి చేయించిన ఆ ఉద్యోగానికి రేపు సోమవారమే ఇంటర్వ్యూ. ఆదివారం శుభ్రంగా భోజనంచేసి బస్సెక్కుతాను. నీవు రోడ్ల మ్మట బలాదూరు తిరక్కుండా బుద్ధిగా బస్సుస్టాండుకు వచ్చినాసరే—లేదంటావా కొంపలోపడి ఏడ్చినాసరే. ఆటోలో సరాసరి వచ్చివాల్తాను. సోమవారం ఉద్యోగానికి శెలవుపెట్టేయ్.

— శశిరేఖ."

'వద్దు, వద్దు' అనుకుంటూనే నాకు కాని ఆ కార్డుముక్కను చదివాను. అది వచ్చింది మూడురోజుల క్రితంవరకూ ఆ ఇంట్లోవున్న భాస్కరంకి. అతగాడు టెలిగ్రాఫిక్ ఆర్డర్స్‌మీద కలకత్తాకు బదిలీ అయి వెళితే, నేను ఆ ప్లేస్‌లో మద్రాసు నుంచి వచ్చాను. అంతా రెండు మూడు రోజుల్లో జరిగిపోయింది. కంపెనీయే అద్దె పే చేసే ఆ కొంపలో నేను మొన్న జేరటం జరిగింది!

ఇవాళ శనివారం. ఆ శశిరేఖ మహారాణీ గారు రేపు రాత్రికి విచ్చేస్తారు కాబోలు. 'భాస్కరంలేడూ' అని ఓ టెలిగ్రాం పారేద్దామన్నా ఆవిడగారు తన అడ్రసు ఇచ్చిఏడ్వలేదు.



ఖర్మ! రానీయ్ చూద్దాం...

*   *   *

ఆదివారం రాత్రి హోటల్లో భోజనంచేసి ఆ రాబోయే శశిరేఖనే క్షణంక్షణం తలుచుకుంటూ ముందుగదిలో పెర్రీమేసన్ చదువుకుంటూ కూర్చున్నాను.

ఆ ఉత్తరంలో భాషచూస్తే ఆవిడగారు ఓ పెద్ద గడుగ్గాయలాగానే వున్నది.

బస్సుస్టాండుకే వెళ్ళి 'ఈ శుభవార్త'కాస్తా జేరవేస్తే మరేచుట్టాల కొంపనన్నా వెతుక్కుంటుందేమోనన్న ఆశవున్నా ఆవిడగారి రూపురేఖలే తెలియవాయె...విజయవాడ నుంచి వచ్చే ఎన్ని బస్సులను శశిరేఖ ఎవ్వరంటూ వెతగ్గలను ?

పదిగంటలప్పుడు ఓ ఆటో ఇంటిముందు ఆగటం, అందులోనుంచి శశిరేఖ అనబడే ఆ పిల్ల ఒక్క ఎగురు ఎగిరి బయటకు దూకటం, ఆపైన సూట్కేసును, బెడ్డింగ్‌నూ బయటకు లాగటం—ఆటో బాబు డబ్బులుచ్చుకొని వెళ్ళిపోవడం... అంతా నేను రోడ్డు మీద వెలుగుతున్న కార్పొరేషన్‌వారి దీపాల కాంతిలో ఆమె అందాన్నిచూచి ఉబ్బి తబ్బిబ్బు అవ్వడంలోనే జరిగిపోయింది

ఆమె రెండింటినీ రెండుచేతుల్తో పట్టుకొని తలుపెదురుగ్గా నోరు తెరుచుకు చూస్తున్న నన్ను చూస్తూనే నేలమీదకు జారవిడిచింది.

"భాస్కరం లేడాలండీ ?"

ఆమె ప్రశ్న ఆమె నాకు గురిపెట్టి వదిలిన తుపాకీ గుండే అవ్వగా నోరుమూసుకొని షాకంలో పడ్డాను.

"భాస్కరమా అండీ ... ఉన్నాడండీ, కలకత్తాలో !"

"అదేమిటి ? అక్కడకు ఎందుకు వెళ్ళాడు ?"

"మూడురోజుల క్రితం ట్రాన్స్ఫరయి వెళ్ళిపోయాడు ... వారి ప్లేస్‌లోనే నేను వచ్చాను !"

"అఘోరించలేకపోయారూ !" అన్నట్లే వున్నది ఆమె మొఖంలో మార్పు ఆ క్షణాన.

తప్పు చేసినవాడిలా తలవంచుకు నిలబడక తప్పలేదు.

"భాస్కరం మా అన్నయ్యండీ! రేపు ఓ ఇంటర్వ్యూ వుంటే బెజవాడనుండి వచ్చాను... నేను వస్తున్నట్లుగా ఒక కార్డు కూడా రాశాను... బస్సు దగ్గరకు రాకపోతే

బద్ధ కించాడేమోలే అనుకున్నాను!...'' అన్నది విన్నగా, దిగులుగా.

ఒక్కక్షణమాగి నేను వనుగుతున్నట్లుగా అన్నాను. ''ఇంకా మీ చుట్టాలెవ్వరూ లేరా అండీ ఇక్కడ?'' అని.

''మా పిన్నీవాళ్ళు ఉండాలండీ... కానీ, ఈమధ్యనే వాళ్ళు ఇల్లు మారినట్లుగా రాశాడు వాడు... అందునా ఇప్పుడు పదిగంటలయ్యే... ఎక్కడని వెతికేది?'' అన్నది దిగులుగా ఆ అమ్మాయి.

అంత అందమైన అమ్మాయి అలా దిగులుతో నీరు కారిపోతుంటే నన్ను జాలి విశ్శబ్దంగా విలబడనీయలేదు.

''పెళ్ళిగ్రాంమీద ట్రాన్స్‌ఫర్ జరిగింది!'' అన్నాను ఒక్కక్షణం తరువాత జాలిగా ఆమె మొఖంలోకి చూస్తూ.

బంగారుతీగెలా వున్న ఆ అమ్మాయి తల వంచుకొని కలవరపాటుతో ఏం చేయాలో తోచనట్లుగా విలబడివున్నది. బస్సు ప్రయాణంలో జుట్టంతా రేగిపోయి మొఖానికి అదో అందాన్ని చేకూరుస్తూ చిందరవందరగా పడుతుంది. అసలే ఎర్రటి మనిషి. దానికి తోడు ఎర్రటి చీరె... గాజులంత రింగులు అటూ ఇటూ అందంగా ఊగుతున్నాయి చెవులకు.

''ఒక పనిచేయండి... మీ కభ్యంతరం లేకపోతే ఈ రాత్రికి ఇక్కడే వుండండి!'' అన్నాను నయం భయంగా ఆ అమ్మాయి వైపుకు చూస్తూ.

''థాంక్యూ వెరీమచ్... నేనూ అదేరిక్వెస్ట్ చేద్దామనుకుంటున్నాను మిమ్మల్ని!'' అన్నది ప్రాణం లేచివచ్చిన దానిలా తలెత్తి చిన్నగా నవ్వుతూ.

నాకునోటమ్మటమాటసరిగ్గా పెగలటంలేదు. ''మా యింట్లో... మా యింట్లో ఇంకా ఆడవాళ్లెవ్వరూ లేరండీ... నేను... నేను... ఇవాళ రాత్రికి ఆఫీసుకు వెళ్లి పడుకుంటాను!'' అన్నాను చిన్నగా.

''...నో... ఫరవాలేదండీ... నాకోసరం మీరు ఇబ్బంది పడనక్కరలేదు...!''

నేను మాట్లాడకుండా పక్కకు తప్పుకున్నాను ఆమెకు దారి ఇస్తూ.

ఆమె పెట్టె, బెడ్డింగ్ లోపలకు జేరవేసింది—అలా జేరవేసింతరువాత నేను కించత్ బాధపడ్డాను గూడా—ఆ లేత వేళ్లచేత అంత బరువైన వాటిని మోయించినందుకు.

''నా పేరు శశిరేఖ!''

''నా పేరు సత్యం!...''

చీరె చెంగుతో మెడనూ మొఖాన్నీ తుడుచుకుంటూ, ''ఒక్కోసారి అనుకోకుండా ఇలాంటి ఇబ్బందుల్లోనే ఇరుక్కోవల్సి వస్తుంది... నేను ఇబ్బంది పడటమేగాకుండా... మిమ్మల్ని గూడా ఇబ్బంది పెడుతున్నాను!'' అన్నది నొచ్చుకుంటున్నట్లుగా.

''అబ్బే...''

''హైద్రాబాద్ నాకు బాగా తెలుసు... ఆ ధైర్యంతోటే మధ్యాహ్నం బయల్దేరాను... పొద్దున్నేవస్తే ఈ ఇబ్బందులు వుండేవే గాదు...''

ఆమె అటూ యిటూ చూస్తుంటే ''మంచినీళ్లు కావాలా?''అని అడిగాను ఆమె వైపుకే చూస్తూ.

ఆమె చిన్నగా నవ్వింది. ''మీరు, మీ సామాన్లు నాకు కొత్త అవ్వవచ్చుగాని...నేను ఈ యింటికి పాతదాన్నే!... నాక్కావాల్సిన వేవో నేను చూసుకుంటానులెండి!'' అన్నది. ''నేను స్నానం చేయందే బ్రతికేలా లేను... నీళ్లేమైనా స్టోర్ చేసివున్నయ్యా?''

''ఆఁ...బాత్ రూంలో వున్నాయండీ!''

''థాంక్యూ... మీరు చదువుకుంటూ కూర్చోండి.. పావుగంటలో స్నానంచేసి వస్తాను!''

''మీరేమైనా తినటానికి...?''

''ఆకలవుతున్నమాట వాస్తవమేగాని—ఇప్పటికే మీకుశ్రమ...దీనికి తోడు మరొకటా కాదంటే ఓ పనిచేయండి—యీ వీధిచివరిలో ఓ ఇరానీహోటల్ వుంది...ఫ్రూట్ బ్రెడ్ పట్టండి... ఫ్లాస్క్ వుంటే రెండు కప్పుల చాయ్ పోయించుకు రండి—డబ్బులిస్తాను!''

''దట్సాల్ రైట్...నేను తెస్తానులెండి!''

''అదేం లాభం లేదు...ఆ టాక్స్ గూడా దేనికి మీకు... ముందు పైసలు తీసుకు వెళ్లండి...లేకపోతే నేను వాటిని ముట్టుకోను గూడా!''

''మీరు ఇప్పుడు నాకు గెస్ట్... నాకు తెలిసినా తెలియకపోయినా మీరు నా కొలీగ్ భాస్కరంగారి చెల్లెలుగారు!'' అన్నాను.

''మీరు ఎన్నైనాచెప్పండి...నా దగ్గర డబ్బులతోటే అయితేనే వాటిని పట్టుకురండి... లేకపోతే వద్దు!''

ఇక తప్పలేదు.

* * *

శశిరేఖా! నీ అందానికి హాట్సాఫ్...



''ప్రశ్నా పత్రం చదవడానికే టైం చాల్లేదు నాన్నా! లేకపోతే ఏమీ రాయకుండా ఎందుకొస్తాను?''

ఆమె స్నానం చేసి బయటకు రావటానికి మరో పావుగంట పట్టుతుంది. అంతకుమించి ఒక్కక్షణంగూడా రోడ్డుమీద వృధా చేయ గూడదనిపించింది. త్వరత్వరగా ఆ రెండు ఫర్లాంగులూ నడిచివెళ్ళి అవసరాలు తీసుకొని యింటికి వచ్చేశాను.

అప్పటికే ఆ శశిరేఖ అసబడ ఆ బంగారు బొమ్మ ఉతుకున్నపూల నాయిల్‌లో మెరిసి పోతూ నాకెదురైన నాకేసే మరు చూస్తున్నట్టుగా అన్పిస్తున్నది.

''థాంక్యూ...''

''మెన్షన్ నాట్ ప్లీజ్!''


''హైద్రాబాద్‌కు మీరు కొత్తగా, వచ్చారా?''


''అవునండీ!''

''అయితే మీరు జాగ్రత్తగా వుండాల్సిందే... గెస్ట్సు తాకిడికాస్త ఎక్కువగానే వుంటుంది... ఒక పగలూ వుండదు, రాత్రి వుండదు... ఇలాగే!'' అన్నది నవ్వి.

''నాకు ప్రస్తుతమున్న చుట్టాలు చాలా తక్కువ!'' అన్నాను టేబుల్‌మీద బ్రెడ్, ఫ్లాస్క్ పెడుతూ.

''నేను [illegible] కనిబెట్టిందేమిటంటే ఇంకా పెళ్ళికాలేదని... ఇంకేం చూచి [illegible] వాళ్ళమ్మాయిని పెళ్ళిచేసుకోండి... ఆ కోరికా తీరిపోతుంది [illegible] నాలుగు రోజుల్లో 'నెడవ సంగం' అని!'' అన్నది నవ్వుతూ [illegible]





## నిద్ర

మొగవాణ్ణయినా సిగ్గుపడటం నావంతు అయింది.

"కానీయండి... టిఫిన్ తినేసేయండి... చాలా పొద్దుపోయింది!"

"మీరుగూడా!"

"నో ప్లీజ్!"

"అదేంకుదరదు మాష్టారు... రెండు ప్లేట్లు తెస్తాను... మాటలు చెప్పుకుంటూ తినేద్దాం!" అంటూ లోపలకు వెళ్ళింది.

ఆ అమ్మాయి అలా అ గదుల్లో తిరుగుతుంటే నా యింటికే వెలుగు వచ్చిందని పిస్తోంది... వాకిటికి నాలుగు మామిడాకులు కట్టి బాజా భజంత్రీలను 'కానీయండోయ్' అనాలనిపించేలా వున్నది.

"దేనికి మీరు ఇంటర్వ్యూకి?" అడిగాను ప్లేట్లుతెచ్చిన ఆమెను.

ప్యాక్ విప్పుతీసి స్వీట్సెవ్ రెండు ప్లేట్లలో సర్దింది.

"అన్నీ నేను తినలేనండి... కంపెనీ కోసరం రెండు... ప్లీజ్... నన్ను ఇబ్బంది పెట్టవద్దు!"

"ఓ.కే... మీరు తినగలిగినవ్వు తినండి...!" అంటూ ప్యాకెట్టు కవర్ విడదీసి పక్కన పడేసి, కుర్చీ అవతలకులాక్కొని కూర్చున్నది.

"చెప్పండి!" అడిగాను.

"అదేదో ప్రైవేటు కాలేజి...అసిస్టెంట్ లెక్చరర్గా...వాడు పంపేశాడు నన్ను అప్లయి చేసిందాకా ... వాడి పోరుపడలేక వినే నేను ఇబ్బందుల్లో పడాల్సివచ్చింది!"

'థాంక్యూ భాస్కరం!' అనుకున్నాను మనస్సులోనే. పైకి, "మీరు?" అడిగాను.

"ఎమ్. ఏ...పైనాలిస్ట్!

"పైనల్...ఎక్కడ?"

"వైజాగ్!"

"నాది ఎమ్.టెక్...మద్రాసు!"

"—అయితే ఉద్యోగంలో చాలాదూరం వచ్చారన్నమాట!"

"అబ్బే అదేంలేదండీ.. మాది అసలు గుంటూరే...మా నాన్న కాంపోజిట్ స్టేట్లో మద్రాసులో పనిచేసేవాడు.. అక్కడే సెటిల్ అయ్యాం!" అన్నాను నవ్వి.

ఆమె రెండు కప్పుల్లో చాయ్ పోసింది.

నేను ఆమెలోని ప్రతి కదలికనూ కుతూహలంతో వీక్షిస్తున్నాను. అసలు అక్కడ అలా

కూర్చుంటే శశిరేఖ మొఖాన్ని ఓరగా చూడవచ్చు — ఆ యాంగిల్‌లో మరీ అందంగా వున్నది!

"మీకు భాస్కరం స్వంత అన్నయ్యేనా?"

"కాదు...కజిన్... అయితేనేం... చాలా క్లోజ్‌గా పెరిగాం...నాకు నాకంటే రెండేళ్ళే పెద్ద!" అన్నది.

వేడివేడి టీ శరీరానికి చాలా హాయిగా వున్నట్లనిపించింది. అందునా దాన్ని ఆ బంగారు తీగెలు ఫ్లాస్కునుంచి కప్పుల్లో పోసినయ్యేమో... షుగర్ మరింకాస్త కలిపినట్లే అనిపించింది.

"చాలా పొద్దుపోయింది... మీరు రెస్టు తీసుకోండి!" అన్నాను చివరి గుక్క ను త్రాగేసి టేబుల్‌మీద కప్పును పెడుతూ. "నేను మేడెక్కేస్తాను...మీరు ముందుగదిలో ఫ్యాను పెట్టుకు పడుకోండి!"

"నేనూ మేడ మీదకు వచ్చేస్తున్నాను... పైన కావలసినంత చోటు. ఈ ఎండా కాలంలో నన్ను క్రింద పడుకోమని నా ప్రాణం ఎందుకు తీస్తారు... పక్కనున్న వేపచెట్టు గాలిని హాయిగా పైన పడుకొని అనుభవించక" అన్నది లేస్తూ.

స్వతంత్రంగా రెండు కప్పులూ బాత్‌రూంలో పడేసేందుకు తీసుకు వెళ్తుంటే, ఆమె మొఖంలోకి ఆత్మీయంగా చూస్తూ,

"థాంక్స్!" అన్నాను ఇంకేమనాలో తెలియక

గడప దాటుతున్న దల్లా ఒక్కక్షణమాగి నా వైపుకు చూస్తూ, "మన మిద్దరం ఒకళ్ళకొకళ్ళం థాంక్స్ చెప్పుకుంటూ కూర్చుంటే ఇక్కడే తెల్లవారి పోతుందికాని... ఏమనుకోకుండా నా బెడ్డింగ్‌గూడా కాస్త పైనపారేస్తే నాకు మేలు చేసిన వాళ్ళవుతారు... ఆటోలో నుంచి ఈగదిలోకి మోసేటప్పటికే నాచేతులు రెండంగుళాలు పొడుగు పెరిగి పోయినయి!" అన్నది.

నీ అందమేగాదు, నీమాటలూ అద్భుతమే, శశిరేఖా!

బలం చేకూరేలా ఇచ్చిన ఇంజక్షన్‌లా వున్న ఆమె మాటలకు నేను లేచి నిలబడుతూ, ఆమె బెడ్డింగునూ, నాబెడ్డింగునూ గూడా రెండు చేతులతో ఒకేసారి లాగించేసాను పైకి— ఆడదాన్ని చూస్తేనే మగవాడు హనుమంతు డవుతాడే — అందమైన శశిరేఖ ముందు నేనే పాటి?

వెనకాలే శశిరేఖ జగ్‌నిండా నీళ్ళు పట్టుకొని ఒక గ్లాసు తీసుకొని పైకివచ్చేసింది.

అప్పుడు రాత్రి పదకొండు గంటలు దాటింది.

"మీరు క్రిందకువెళ్ళి తాళం వేసిరండి!" అన్నది పైకి వస్తూనే.

ఆమె కంఠం ఎంతో పరిచయస్థురాలిదిలా వున్నది—అంతేగాదు, నాకు తెలియని అధికారమేదో మిళితమై నామీద స్వారి చేస్తున్నట్లే వున్నది.

నేను బుద్ధిమంతుడిలా క్రిందకు వచ్చి ఇంటికి బయటతలుపు తాళంవేసి, మరో ఐదు నిముషాల్లోనే పైకి జేరాను.

"మద్రాసులో మీ ఇల్లెక్కడ?"

"టీ నగర్!"

"నాలుగేళ్ళ క్రితం ఒకసారి చూచాను... బాగుంటుంది మద్రాసు!" నా మొఖాన ఒక కాంప్లిమెంట్ పారేసినట్లున్నది ఆమెమాట!

> "నేనెప్పుడూ పాత బాకీలని తీర్చను!" అన్నాడు గిరీశం.
>
> "కొత్త బాకీల సంగతి?" అని అడిగాడు ఆదుర్దాగా రామారావు.
>
> "పాతబడనిస్తాను..."

ఆమెనే ఆ పండువెన్నెలలో కన్నార్పకుండా చూస్తున్నాను — దూరంగా ఓ పక్కగా బెడ్డింగ్‌మీద పరిచిన తెల్లదుప్పటిమీద రంగు రంగుల పూలకుప్పలా కూర్చొని నా వైపే చూస్తున్నది శశిరేఖ.

"నా స్పెషల్ సబ్జక్టు సైకాలజీ... గుర్తున్నదా మాష్టారూ!" అన్నది రెండు నిముషాల నిశ్శబ్దాన్ని చీలుస్తున్నట్లుగా నవ్వి.

"చెప్పారు!"

"మీరు నా గురించే ఆలోచిస్తున్నారు, అవునా?"

తడబడక తప్పలేదు.

"అబ్బెబ్బే!"

"ఇంకేం... కన్ఫరమ్‌కూడా చేసేశారు... అది నిజంకాకపోతే ఆ తడబాటు దేనికి?"

ఇంకేం మాట్లాడేది... నోరు మూసుకోవటం అన్నివిధాలా ఉత్తమం అనిపించగా, నోరు నొక్కుకొని మెదలకుండా పడుకొన్నాను.

"నా మాటలకు మీ మనస్సు కష్టపెట్టుకుంటే నేను బాధ్యురాలిని కాదండోయ్... వున్నదేదో మొఖంమీద అనేయటమే శశిరేఖ పాలసీ!" అన్నది నవ్వి రెండు మబ్బు తునకలు చంద్రుడిని కప్పివేయ వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాయి.

"మీ యిల్లుకాబట్టి మీరంత స్వేచ్ఛగా పడుకున్నారు... భాస్కరం ఇక్కడలేడు అనే షాక్ నాకు నిద్ర పట్టనీయుటంలేదు!..." అన్నది కంఠం తగ్గించి విచారిస్తున్నట్లుగా శశిరేఖ.

మోచేతుల మీదుగా లేస్తూ, "పడుకోండి... అతగాడు లేకపోవటం ఒక షాకే అవ్వవచ్చుగాని... ఇది మీకు బాగా పరిచయమున్న ఇల్లు... కొత్త ఫీలవ్వనద్దు!" ఆమె మాటలు ఆమెకే అప్పచెబుతున్నట్లుగా అన్నాను.

ఆమె నవ్వేసి, "ఇల్లు పరిచయమైనదే అవ్వవచ్చుగాని... మనుష్యులు కొత్త అవ్వటంతో నాకు నిద్రపట్టటంలేదు... నేను ఆడదాన్ని కదండీ... నా భయాలు నావి!" అన్నది వేపచెట్టుకొమ్మల నడుమ గూడు కట్టుకుంటున్న చీకట్లోకి చూస్తూ.

నాకు ఆమె మాటలు కష్టం కలిగించిన మాట వాస్తవమే! ఇలాంటి భయాలూ ఆందోళనలూ లేకుండా వుండాలనే ఆఫీసుకు వెళ్ళి ఈ రాత్రికి ముడుక్కుమూసుకుందామను కున్నాను 'వద్దని' ఆవిడే అన్నది ... ఇప్పుడు భయం అంటున్నదీ ఆవిడే!

కాస్త నిష్ఠూరంగానే అన్నాను, "మీకు ముందే చెప్పాను ఇప్పుడయినా నాకు ఫరవా లేదు...ఆఫీసుకు వెళ్ళిపడుకోమంటారా?"

"నా ఉద్దేశ్యం అదిగాదు ... నేను ఒంటరిగా వున్న ఆడదాన్ని ... మీరా పరాయి మొగవారు...అలాంటి భయముంటే మీయింట్లో కాలుపెట్టేదాన్నేగాదు...కాని, నిద్ర మాత్రం పట్టటంలేదు అంటున్నాను!" అన్నది చిన్నగా.

ఇక మాటలు పెంచడం ఇష్టంలేదన్నట్లుగా కళ్ళుమూసుకు పడుకున్నాను.

"ఆల్‌రైట్...గుడ్‌నైట్...నా మాటలు మీకు కష్టం కలిగిస్తే నన్ను మన్నించండి!" ఆమె పడుకున్న శబ్దమయింది.

నేను కావాలనే జవాబు ఇవ్వలేదు.

కోపమనేది సామాన్యంగా మనిషిని ఎక్కువసేపు ఆవహించలేదు. అందునా అందమైన ఆడపిల్లమీద, మల్లెపూలమీద ... లేదంటే సంపెంగలూ, సన్నజాజులయినాసరే—

అది మొగవాడి బలహీనత అంటే నేను చెప్పగలిగిందేమీలేదు !

కళ్లమీద చేతులు పెట్టుకొని ఆమె మీద కోపంతో పడుకున్న నాకు అది అరనిమషంలోనే మంచులా విడిపోవడమే గాకుండా ... అది ఓ బొమ్మలా తయారయి నా ముందు బెడ్డింగ్ మీద నన్ను లాకుతూ ఓ స్త్రీ ఆకారంలో కూర్చున్నది !

ఇంకెవరిది ఆ బొమ్మ — శశిరేఖే !

నా రెండు చేతులూ ఆమె బుజంమీద వేసి ఆమెను గుండెలకు హత్తుకుందామా అన్నట్లుగా దగ్గరకు తీసుకోబోయాను.

ఆమె తన రెండు గులాబీ రంగు పెదాలను సున్నాలా చుట్టేసి 'తప్పు' అని మందలిస్తున్నట్లుగా నా కళ్లలోకి చూడసాగింది.

'చూడండి చంద్రుడెలా తొంగి చూస్తున్నాడో ... నక్షత్రాలు ఫక్కుమని నవ్వటం లేదా ? ... చల్లగాలి మన గుసగుసలను అందరి చెవులలో వూదేస్తే మన పరువేంకాను... ఉహూ...' ఆ మల్లె దండ తన తలను అటూ యిటూ ఊపుతూ, 'మన పెద్దవాళ్ళు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేంతవరకు ఎవరి బెడ్డింగ్‌లు వాళ్ళవే !' అని ఆమె నవ్వుతూంటే ముత్యాలు ఆ పండు వెన్నెల్లో వక్కమీదగా దొర్లి నేల మీదకు జారిపోతుంటే, "అయ్యయ్యో" అనిగాభరా పడుతూ లేచి కూర్చున్నాను.

"ఇంకా మీకు నిద్రపట్టలేదా ?" ఎదురుగ్గా శశిరేఖ తన బెడ్డింగుమీద లేచి కూర్చుంటూ అన్నది.

ఉలిక్కిపడి కళ్ళు నులుముకున్నాను. దూరంగాడున్న శశిరేఖ తలమీద పక్కపాపిటిలో చంద్రుడు ఫక్కుమన్నాడు— నాలోని బలహీనతను చూచి నవ్వుతున్నట్లుగా.

"ప డు తు న్న ది ... పడుతున్నదండీ !" అంటూ చటుక్కున దుప్పటి తీసుకొని కప్పేసుకున్నాను—ఆ క్షణాన నా మొఖంలోని రక్తాన్నంతా ఎవ్వరో పీల్చేసినట్లే అనిపించింది !

"మీకు ఈ రాత్రి నిద్ర పట్టదు లేండి !" శశిరేఖ నవ్వుల్ని వెదజల్లుతూంది.

నాలో కోపం కస్సు మన్నది. ఆమె నాలోని బలహీనతనే ట్రంప్ కార్డు చేసుకొని నా మొఖాన కొడుతున్నందుకు !

"ఎందుకని ?"


"నేను ఎమ్. ఎ. సైకాలజీనండీ, సత్యం గారూ !"


మొఖం ముడుచుకు పడుకోవటంతప్పా నేను చేయగలిగిందేమీ లేదు...

ఆమె తన అన్నగారికి రాసిన ఉత్తరంలో భాష మరో సారి కళ్ళముందు గిరగిరా తిరగగా ఈ అగ్గి బరాటాతో మాటలు పెంచటం నాకు ప్రమాదమే అనిపించింది...

లేనిపోనిది...ఆడవాళ్లతోమాట...నిప్పుతో చెలగాటం లాంటిది !

శశిరేఖ నవ్వుతునే వున్నది. ఆ నవ్వు గిర్రున రాలు తిరుగుతూ...దుప్పట్లో ముడుచుకు



పడుకున్న నా చెవుల్లోకిగూడా దూరిపోతోంది. ఆమె అలా నవ్వుతుంటే ఆమె బుగ్గల్లో సొట్టలు పడుతున్నాయి. ఆ వేపచెట్టు గాలిలో ముందుకుపడుతున్న ఆమె ముంగురులుగూడా కిలకిలలాడుతున్నట్లే వున్నాయి .. కాని, ఒత్తయిన ఆ మెత్తని జుట్టును చివరలు మడతేసి రబ్బరు బ్యాండ్ వేయకుండా వుంటే చాలా బాగుంటుందనిపించింది— ఈ అందమైన ఆడపిల్లకు జడచివరలు ఎలా వదిలి వేయాలోగూడా తెలయదు... ఆ బొట్టు మాత్రం అమ్మమ్మలా అంతనా... చక్కగా, చిన్నగా ఆమె కట్టుకున్న చీరెరంగు బొట్టు కనబడీ కనబడకుండా పెట్టుకుంటే... శశిరేఖా! ఈ ప్రపంచంలో నీ అందానికి పోటీ లేదోయ్, అమ్మాయీ...

అబ్బ... ఏమిటబ్బా... ఏదో పూలబాణం గుండెల్లో తాకుతున్నదే... నొప్పి... నొప్పి.. నొప్పి... శశిరేఖతల్లీ! కాస్త... ఇంకాస్త దగ్గరిగా జరగరాదూ... గుండెలమీద నీ బంగారు తీగెలతో మంత్రం వెయరాదూ.. నేను భరించలేనోయ్ మేడం... మా అన్న గారు కలకర్తా పోతూపోతూ, నా గుండెలమీద నిన్ను తెచ్చిపెట్టాడు ... కాస్త నన్ను బ్రతికిద్దూ, ప్లీజ్ ...

నాకీ బ్రాంచ్‌మనేజర్ వుద్యోగం ఎందుకు? ఈ కొంప ఎందుకు ? ఈ ఒంటెను కారు ఎందుకు. . వచ్చిన మా నాన్నయిచ్చిన ఇంత ఆస్తి ఎందుకు?. . ఉఁహూఁ... ఇప్పుడు నువ్వులేందే నేను బ్రతకలేను, శశిరేఖా..

ఇక నా బ్రతుకులో ఇంత నూనెపోసి దీపం వెలిగించవలసినదానివి నీవే... నీవే శశిరేఖా ... రేఖా... శశిరేఖా !...

పైపైకి, మొఘాలలోనికి ఎగిరిపోతున్న శశిరేఖను ఒళ్ళోకి లాక్కుందామా అన్నంత ఆవేశంగా లేచికూర్చున్నాను

"అదేమిటి మాష్టారూ! రెండుగంట లవుతుంది. మీరింకా నిద్రపోనేలేదా ?" అన్నది ఎదురుగ్గా బెడ్డింగ్‌మీద శశిరేఖ కలవరపడుతున్నట్లుగా తనూ లేచి కూర్చుంటూ.

ఒక్కసారి నా ఊహలన్నీ బెదరిపోగా, ఎన్నెవరో పాతాళంలోకి తొక్కివేస్తున్నట్లని పించింది.

'ఛీ! ఛీ!... వెధవబ్రతుకు... చస్తే ఇంకా ఆ అమ్మాయిని తలవకూడదు!' దుప్పటిని రెండు మడతలేసి బిగించాను...

జోరున ఈదురుగాలి కొడుతుంటే ఇక దుప్పటి తీయక తప్పలేదు. తీసిన మరుక్షణం లోనే తీక్షణంగా పైకొచ్చేసిన సూర్యుడు నా కళ్లల్లో కళ్లు పెట్టి నన్ను కలవరపెట్టేశాడు.

ఎంతయిందా అని చేతి గడియారం చూసు కుంటే ఎనిమిదిన్నర!

కలవరపాటుతో శశిరేఖ కోసరం పక్కకు చూస్తే—ఖాళీ!

ఛ! ఇంత ఆలశ్యంగానా లేవటం...శశిరేఖ క్రిందకు వెళ్ళి వుంటుందనుకుంటూ నేనూ నా బెడ్డింగ్‌ను తీసుకొని వడివడిగా క్రిందకు వెళ్ళాను.

తలుపు దగ్గరిగా వేసివున్నది. తలుపు తీసు కొని లోపలికి వెళ్లి బెడ్డింగ్‌ను మంచం మీద పడేశాను. ఆశగా నలువైపులా ఆ బంగారు తీగకోసరం చూస్తే నిరాశే మిగిలింది.

బాత్ రూంలో వున్నదేమొ...నీళ్లచప్పుడు గూడా అవుతుంది.

టేబిల్‌మీద ఇంటితాళం చూచేటప్పటికి— 'అవును' తన తల క్రింద దిండు క్రింద తాళం చెవిని శశిరేఖ తీసుకున్నదన్నమాట!' అనే ఆలోచన నా మీద సంపెంగల మత్తునే వెదజల్లింది.

కాని ఇంతలోనే బాత్‌రూంలో నుండి పని అవ్వ బయిటకు వచ్చి నాకేదో చెప్పబోయేటంతలోనే నా దృష్టి ఆ తాళం క్రింద వున్నకాగితం మడతమీద పడింది.

వింతగా దాన్ని చేతిలోకి తీసుకొని మడత విప్పాను—

మాష్టారూ!

ఎందుకు నిద్రలేని రాత్రులతో కృంగి, కృశించి పోతారు? శుభ్రంగా మీకు నచ్చిన ఓ అమ్మాయికి మూడు ముళ్ళూ వేయండి!

రాత్రి మీ రిచ్చిన ఆతిధ్యానికి కృతజ్ఞురాలిని. మీరు నిద్ర లేచిందాకావుంటే నా ఇంటర్వ్యూ గంగలో కలిసి పోతుంది.

—శశిరేఖ."


పి. ఎస్ : ఈ క్రిందదే నా చిరునామా...

ఆ ఉత్తరం చదివినతరవాత శశిరేఖ తన చిరునామాను నాకెందుకిచ్చిందో అర్థంగాక ఆ రాత్రంతా నిద్రపోలేదు. తరువాత తెల్లవారు ఝామునకు ఎప్పటికో ఆ కారణం అర్థమవ్వగా మరునాడు రాత్రంతాగూడా నిద్ర పట్ట లేదు!





రు. 15/-లలోనే రేడియో



మా క్రొత్త స్కీము క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పని చేసే మీడియం వేవ్‌పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. సంగీతం, వార్తలు వగైరా వినండి ఉత్తమంగా పని చేస్తుంది. పోస్టేజీ రు. 3/— వి. పి. పార్శిలు కొరకు వ్రాయండి. ఆమోదించబడకపోతే వెల వాపసు చెయ్యబడగలదు ఇంగ్లీషులో వ్రాయండి
BUNTY RADIOS (B-19)
Durgiana Amritsar.




యద్దనపూడి సులోచనారాణి
ఈతరం కథ 10-00
(ఆంధ్రజ్యోతి సీరియల్)
మాదిరెడ్డి సులోచన
నాగమల్లికలు 5-00
(తరుణ సీరియల్)
శ్రీధర
నాగవిపంచి 6-00
(ఆంధ్రప్రభ సీరియల్)
వడ్డెర చండీదాసు
హిమజ్వాల 15-00
ఆంధ్రపాఠకలోకాన్ని ఉర్రూతలూగించిన నవల
(ఆంధ్రజ్యోతి సీరియల్)
కె. రామలక్ష్మి
మూడో మనిషి 6-00
(జ్యోతి సీరియల్)
ఆడది 6-00
M O పంపినవారికి పోస్టేజి ఉచితం
V P పద్ధతి లేదు
నవభారత్ బుక్ హౌస్
విజయవాడ-2.